

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 114 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 25, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# బడ్జెట్ సేవల బాధలు!



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- అమాంతంగా పెరిగిన బడ్జెట్ లెక్కలు
- ఆర్థిక భారాన్ని అనుభవిస్తుంది పేదలే
- సంక్షేమాల బడ్జెట్ నిధులు కాంట్రాక్టులకు వాడుతున్నారు
- పేద ప్రజల ఆసరా కోసం తగ్గుముఖం పడుతున్న బడ్జెట్
- రైతు సంక్షేమం ధనికులకు దాసోహం అవుతుంది
- వ్యవస్థల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు ఎటుమాగుతున్నాయి
- షెడ్యూల్ కులాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎక్కడ
- బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ ఊసే లేదు
- లక్షల కోట్ల బడ్జెట్..లెక్కలు తప్పుతున్నాయి
- సచివాలయం సాక్షిగా నిధులు ఎటుమల్లుతున్నాయి
- డాక్టర్ బరిగెల శివ





హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిధుల కేటాయింపులో నిరుపేదలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. 2023 సంవత్సరం చివరి మాసంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మూడు దఫాలుగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని ప్రతి బడ్జెట్లో 3 లక్షల కోట్లకు తగ్గకుండా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం పేద ప్రజలకు పేద ప్రజల సంక్షేమాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన ప్రజలందరూ నిరాశకు లోనవక తప్పలేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో అప్పుల లెక్కలను సరి చేస్తున్నామంటూ రెండున్నర సంవత్సరాల కాలంలో 3 కోట్ల 71 వేల అప్పును కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారన్నారు. రాజకీయపరంగా అభివృద్ధి జరుగుతుందో ప్రజా సంక్షేమ పరంగా అభివృద్ధి జరుగుతుందో తెలియదు గానీ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మాత్రం వాస్తవమని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రిగా పని చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరు సంవత్సరాల కాలంలో కేవలం పేద ప్రజల సంక్షేమాన్ని మాత్రమే ఉన్నత స్థాయిలో అభివృద్ధి పరచారాని ప్రస్తుతం తను లేకున్నప్పటికి తన ఆశయాలు తన సంక్షేమ అభివృద్ధి ఫలాలు పేద ప్రజలకు చేసిన మేలులు నేటికీ ప్రజలు జ్ఞాపకం పెట్టుకుంటున్నారంటే ప్రజాసేవ చేయాలనే దృఢమైన సంకల్పం క్రమశిక్షణ కలిగిన రాజకీయ నేతగా వైయస్ రాజశేఖర్ రెడ్డిని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ప్రస్తుత రాజకీయ నాయకులు కనీసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమల్లో దరిదాపుల్లో కూడా చేరలేరు అనేది వాస్తవం అన్నారు. 2004లో కేవలం రైతు సంక్షేమానికి రైతు రుణమాఫీకి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల కోట్ల రూపాయలను - మిగతా 2లో..

## దేశంలోనే తొలి ప్రయోగం..

బేగంపేట రన్‌వే కింద మల్టీ-లేన్ అండర్‌పాస్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఏళ్లుగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద వాహనాల రాకపోకల కోసం మల్టీ-లేన్ అండర్‌పాస్ నిర్మాణానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×) నుంచి అనుమతులు సాధించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. సుచిత్ర జంక్షన్ నుంచి ప్యారడైజ్ సర్కిల్ వరకు - మిగతా 2లో..



## సర్వర్లలో సాంకేతిక లోపం

తెలంగాణలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

2

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ లేబర్ అధికారి

బెల్లంపల్లిలో ఏసీబీ దాడులు

8

## అసెంబ్లీలో మల్లారెడ్డి మార్క్ ప్రసంగం


డంపింగ్ యార్డ్ వాసన భరించలేకపోతున్నానంటూ ఆవేదన!

8





## క్రైస్తవ మేధావిని కోల్పోయాం




- ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజాన్ని కలిసివేసింది
- ప్రథమ వర్ధంతి సందర్భంగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ
- ప్రవీణ్ పగడాల మరణంతో కన్నీటిపర్యంతమైన క్రైస్తవ సమాజం
- ప్రపంచ దేశాలను కదిలించిన ప్రవీణ్ పగడాల హత్య
- ప్రవీణ్ పగడాల జ్ఞానాన్ని నెగ్గలేకే హత్య చేశారు

2

# బడ్జెట్ సేవల బాధలు

మొదటి పేజీ తరువాయి

రుణమాఫీచేయడం కోసం ముఖ్యమంత్రి హోదాలో తొలి సంతకం చేసిన దానిని అమలుపరిచిన రాజకీయ నేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని రైతులను అభివృద్ధి పరచాలనే సదుద్దేశంతో ఆ రోజుల్లోనే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర 2100 కు పలకడం ఎంతో గొప్ప చరిత్ర అన్నారు.ప్రస్తుతం అమలుపరచబడుతున్న సంక్షేమాలని సగానికి పైగా దళారీలే లబ్ధి పొందుతున్నారని పేదవాళ్ళకు చెందాల్సిన సంక్షేమ ఫలాలు కింది స్థాయి వరకు చేరడం లేదని గుర్తు చేశారు.వికలాంగులకు ప్రత్యేక రక్షణ చట్టాలను రిజర్వేషన్లను అమలుపరిచిన ఘనీయుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అభినందించారు.ఏ రాజకీయ నాయకుడైన చరిత్రకారుడు కావాలన్నా చరిత్రహీనుడు కావాలన్నా అధికార పదంలో వారు నిర్వహించిన ప్రజాసేవే దానిని తెలియజేస్తుందని గుర్తు చేశారు.ఆ తర్వాత రైతులను అంతగా ఆదుకున్న నేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావేనని గుర్తు చేశారు.రైతులను కంటికి రెప్పలా చూసుకోవడం కోసం ప్రత్యేక నిధులతో పాటు రైతు సంక్షేమాలను ఏర్పాటు చేస్తుండడమే కాకుండా రైతులను ప్రభుత్వంలో సొంత కుటుంబ సభ్యులుగా చూసుకునే నాయకులు ఎంతో గొప్ప అనుభూతిని పొందారని ప్రస్తుత రాజకీయాల్లో తెలుగు రాష్ట్రాల్లో రైతు సంక్షేమం కుంటుపడిపోతుందని లక్షల మంది రైతులకు రుణం అందకపోగా రైతు భరోసా కూడా అందకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికి సుమారుగా 9 లక్షల 27 వేల కోట్ల రూపాయలను బడ్జెట్ రూపంలో ఆర్థిక శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టారని రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలకు వివిధ రూపాల్లో నిధులు కేటాయిస్తూ బడ్జెట్లు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా ఉన్నప్పటికీ వ్యవసాయం,పంచాయతీరాజ్ గ్రామపంచాయతీ,విద్యాశాఖ,ఇరిగేషన్,విద్యుత్ శాఖ,ఆరోగ్యశాఖ,సివిల్ సప్లై శాఖ,ఇలా శిశు సంక్షేమ శాఖ,ఇండస్ట్రీస్ శాఖ,ఐటీ శాఖ,మైనారిటీ సంక్షేమ శాఖ,పశు సంవర్ధక శాఖ,కార్మిక శాఖ,చేనేత శాఖ,ఇలా ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిధులను కేటాయించడం జరిగినప్పటికీ గత సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ ప్రస్తుత సంవత్సరం అదే శాఖలకు కేటాయించిన నిధులు తగ్గుముఖం పట్టాయని అందులో ప్రధానంగా వ్యవసాయం ఇరిగేషన్ ఇండస్ట్రీస్ చేనేత శాఖలకు నిధుల కేటాయింపు తగ్గిపోయిందని గుర్తు చేశారు.పేదలకు కేటాయించబడుతున్న నిధులన్నీ తగ్గుముఖం పడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి ఫలాలను నీరుగారుస్తుందని స్పష్టంగా నిధుల కేటాయింపు తెలియజేస్తుందన్నారు.ఒకవైపు రైతులు రైతు భరోసా అందక అనేక రకాల ఇబ్బందులు పడుతుండగా మరోవైపు విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ చేరక హరిగోశ పడుతున్నారని గుర్తు చేశారు.కరెంటు కోతలు కన్నీటి బాధలను మిగిలుస్తుండగా కార్మికులకు చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణను గడుపుకోలేని స్థితిలో వేదనపడుతూ మదనపడుతూ చాలా చోట్ల జీవితాలను చాలిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో వికలాంగుల సేవలు క్షీణించిపోతున్నాయని వికలాంగులకు దక్కాల్సిన హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు.ఓట్ల కాడికి వచ్చేసరికి గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు వికలాంగుల ఓట్లను పొందుకున్నారని సేవా అనేసరికి ప్రభుత్వం ముఖం చాటేస్తుందని తీవ్రంగా బాధపడ్డారు.వికలాంగుల సంక్షేమాన్ని విడమరుస్తున్న ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నామని ఎలా చెప్పగలరు అంటూ సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమాల పేరు మీద కేటాయించిన నిధులన్నీ తగ్గుముఖం పడుతుండగా కేటాయించిన నిధులకు గాను ఆదాయ సమీకరణ లెక్కలు సమానంగా ఉండకుండా హెచ్చుతగ్గుల పాలవుతూ వివిధ శాఖల నుండి సమకూర్చుకుంటున్న నిధుల ఆధారాలు బయటకు పొక్కడం లేదన్నారు.ప్రధాన శాఖలన్నీ నిధులు లేక విలవిలడుతున్నాయని ప్రభుత్వం తరఫున ఏ అభివృద్ధి జరగాలన్న ప్రభుత్వ అనుమతులు పొందుకోవాలనే పరిస్థితికి తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను మార్చారని ఏ ప్రభుత్వ శాఖలో చూసిన చిన్న పని కావాలన్నా సచివాలయ అనుమతులు అంటూ దాటేస్తున్నారని ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర నిధులను పేద ప్రజలకే చెందాల్సి ఉంటుండగా ప్రజాసేవ అనేసరికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అంటూ వేలకోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు అనేసరికి రాత్రికి రాత్రే ఉత్తర్వులు మంజూరు అవుతున్నాయని అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బడ్జెట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖలకు కేటాయిస్తున్న నిధులు మార్గమధ్యలో దారిమల్లుతూ అభివృద్ధి పేరు మీద కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పేరుమీద కొన్ని కాంట్రాక్టుల పేర్ల మీద కొన్ని దారి మళ్లించబడుతూ ప్రజాసేవలో వెనుకబాటుతనాన్ని చూపిస్తుందని తెలిపారు.ప్రజల మెప్పును పొందుకోవాలనుకునే ప్రభుత్వం ప్రజాసేవను అనుకున్న స్థాయిలో కొనసాగించాలంటే అన్ని శాఖలకు కేటాయించబడిన నిధులు ఆయా శాఖల కోసం మాత్రమే వినియోగించుకోవాలని ఒక శాఖ కేటాయించిన డబ్బులు మరో శాఖకు మార్చకూడదని అసెంబ్లీ సాక్షిగా అమలు కావలసిన ప్రజా సంక్షేమ అభివృద్ధి ఫలాలని కాల పరిమితులకు అనుగుణంగా ప్రజలకు లబ్ధి చేకూర్చబడాలని అలాంటప్పుడే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉంటాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి ఆనవాళ్లు పూర్తిగా నశించిపోతున్నాయని నాయకుల పెత్తనం ద్వితీయ శ్రేణి నాయకుల వ్యాపారాలు కాంగ్రెస్ పార్టీని ప్రజలకు దూరం చేస్తున్నాయని అర్థం చేసుకోవాలన్నారు.రాష్ట్ర బడ్జెట్ నిధులన్నీ పేద ప్రజలకు దక్కాలని ఒక్కనించి చెప్పారు.

**రాష్ట్ర బడ్జెట్ తగ్గింపు వ్యత్యాసాలు**

2025--26 బడ్జెట్ వర్సెస్ 2026--27 బడ్జెట్‌లి

**వ్యవసాయం**

2025--26 : రూ24,439 కోట్లు రూపాయలు
2026--27 : రూ23,179 కోట్లు రూపాయలు
తగ్గింపు.

**పంచాయతీ రాజ్ గ్రామాభివృద్ధిలి**

2025--26 : రూ31,605 కోట్లు రూపాయలు
2026--27 : రూ 33,688 కోట్లు రూపాయలు
పెంపు

**విద్యా శాఖ**

2025--26 : రూ 23,108 కోట్లు రూపాయలు
2026--27 : రూ26,674 కోట్లు రూపాయలు
పెంపు ఇరిగేషన్

2025--26 : రూ23,373 కోట్లు రూపాయలు
2026--27 : రూ 22,615 కోట్లు రూపాయలు
తగ్గింపు

**విద్యుత్ శాఖ (ఎనర్జీ)**

2025--26 : రూ21,221 కోట్లు రూపాయలు
2026--27 : రూ21,285 కోట్లు రూపాయలు
దాదాపు సేమ్

**ఆరోగ్య శాఖ**

2025--26 : రూ12,393 కోట్లు రూపాయలు
2026--27 : రూ13,679 కోట్లు రూపాయలు
పెంపు

**సివిల్ సప్లై శాఖ**

2025--26 : రూ5,734 కోట్లు రూపాయలు
2026--27 : రూ7,366 కోట్లు రూపాయలు పెంపు
మహిళా

**శిశు సంక్షేమం**

2025--26 : రూ2,862 కోట్లు రూపాయలు
2026--27 : ?3,143 కోట్లు రూపాయలు పెంపు

**ఇండస్ట్రీస్ శాఖ**

2025--26 : రూ 3,527 కోట్లు రూపాయలు
2026--27 : రూ3,490 కోట్లు రూపాయలు తగ్గింపు

**ఐటీ శాఖ**

2025--26 : రూ 774 కోట్లు రూపాయలు
2026--27 : ?875 కోట్లు రూపాయలు పెంపు.

**మైనారిటీ సంక్షేమం**

2025--26 : 3,591 కోట్లు రూపాయలు
2026--27 : రూ3,769 కోట్లు రూపాయలు పెంపు

**పశు సంవర్ధక శాఖ**

2025--26 : రూ1,674 కోట్లు రూపాయలు
2026--27 : రూ1,529 కోట్లు రూపాయలు
తగ్గింపు

**కార్మిక శాఖ**

2025--26 : రూ900 కోట్లు రూపాయలు
2026--27 : రూ998 కోట్లు రూపాయలు పెంపు
చేనేత శాఖ 2025--26 : రూ371 కోట్లు కోట్లు రూపాయలు 2026--27 : రూ.258 కోట్లు కోట్లు రూపాయలు తగ్గింపు

వ్యవసాయం తగ్గింది.
ఇరిగేషన్ తగ్గింది.
ఇండస్ట్రీస్ తగ్గింది.
చేనేత తగ్గింది.

# క్రైస్తవ మేధావిని కోల్పోయాం

**ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజాన్ని కలిసివేసింది**
**ప్రథమ వర్ధంతి సందర్భంగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ**
**ప్రవీణ్ పగడాల మరణంతో కన్నీటిపర్యంతమైన క్రైస్తవ సమాజం**
**ప్రపంచ దేశాలను కదిలించిన ప్రవీణ్ పగడాల హత్య**
**ప్రవీణ్ పగడాల జ్ఞానాన్ని నెగ్గలేకే హత్య చేశారు**

**కాజీపేట జై భీమ్ న్యూస్:-**

క్రైస్తవ హక్కులకు రక్షణ కవచంలా నిలిచిన ప్రముఖ దైవజనులలో డాక్టర్ ప్రవీణ్ పగడాల ఒకరని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జన్ను ఇర్మియ అన్నారు.ప్రపంచ క్రైస్తవులను కంటతడి పెట్టించిన ప్రవీణ్ పగడాల హత్య కేసు దేశంలోనే కాకుండా ప్రపంచంలోని ప్రతి క్రైస్తవున్ని కంటతడి పెట్టించిందని తన హత్యపై ఇప్పటికి విచారణ జరుగుతూనే ఉంటుండగా నిగూడమైన ఆధారాలను దాసిపెట్టి తప్పుడు ఆధారాలతో సభ్య సమాజాన్ని తప్పుదోవ పట్టించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.దైవజనులు ప్రవీణ్ పగడాల జ్ఞానాన్ని తట్టుకోలేకే కుట్రపూరితంగా హత్య చేశారని తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు ప్రవీణ్ పగడాల మరణంపై న్యాయపోరాటం కోసం లక్షలాదిమంది ఐక్యంగా ఉద్యమించారన్న సంగతిని జ్ఞాపకం చేశారు.ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రవీణ్ పగడాల సేవలను జ్ఞాపకం చేసుకుంటూ కొవ్వొత్తుల శాంతిరాలని నిర్వహించారు.ప్రవీణ్ పగడాల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దేవుని పరిచర్యలో యధావిధిగా ముందుకు సాగుతున్నందుకు దేవుడు వాళ్లకు కావాల్సిన ఆయురారోగ్యాలను శక్తి సామర్థ్యాలను అనుగ్రహించాలని కోరారు.మంగళవారం క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఆధ్వర్యంలో.ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట జంక్షన్ లో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు పాస్టర్ సింగారపు రాజు అధ్యక్షతన .డాక్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి సందర్భంగా క్యాండిల్ ద్వారా వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డా జన్ను యిర్మీయా. నేషనల్ జాయింట్ సెక్రెటరీ. బ్రదర్ కిన్నెరా రంజిత్ కుమార్. రెండు తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు. రెవ. పి. విలియం కేరి క్రైస్తవ హక్కుల రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొడవటి రవి గడ్డం కిరణ్ తదితర దైవజనులు విశ్వాసులు పాల్గొన్నారు.

# వరంగల్‌కు ఎంఎన్ఆర్ఈజీఎస్ అమలులో అన్యాయం

**లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య**

**న్యూఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) అమలులో ఉన్న లోపాలపై లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ పథకం కింద 125 రోజుల వరకు ఉపాధి కల్పించే అవకాశం ఉన్నప్పటికీ, వరంగల్ జిల్లాలో ఆ లక్ష్యం సాధనలో తీవ్ర వైఫల్యం ఉన్నదని ఆమె తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 100 రోజులకు పైగా ఉపాధి పొందిన కుటుంబాలు కేవలం 42 మాత్రమే ఉండగా, 2024-25లో అది మరింత తగ్గి 29 కుటుంబాలకు పరిమితమైందని వెల్లడించారు. ఈ సంఖ్యలు రాష్ట్ర, దేశ సగటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నీటి సంరక్షణ, ఫార్మ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి మరియు భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన పనులు చేపట్టినప్పటికీ గత రెండేళ్లలో 5,348 పనులు పూర్తి చేసి రూ.65 కోట్లకు పైగా వ్యయం చేసినప్పటికీ గ్రామీణ కుటుంబాలకు తగిన ఉపాధి కల్పించడంలో లక్ష్యం సాధించలేకపోయారని పేర్కొన్నారు. అదనంగా, 2025లో ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)" చట్టం కింద 125 రోజుల ఉపాధి హామీ అమలు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే 125 రోజుల ఉపాధి హామీ అమలు చేయాలని, తెలంగాణలో పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డా. కడియం కావ్య గారు డిమాండ్ చేశారు. దీంతో వరంగల్ జిల్లాలోని గ్రామీణ కుటుంబాలకు అదనపు పనిదినాలు, సమయానికి వేతనాలు లభించి జీవనోపాధి మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సైబర్ మోసాలతో జాగ్రత్త

**పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానమే సైబర్ మోసాలు చేయిస్తుంది**
**విద్యార్థులు సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలి**
**ఆధునిక సమాజం మోసాలను పసిగట్టాలి**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

"సైబర్ మోసాల పై అవగాహనా కలిగి ఉండాలి" అని సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. చరణ్ కుమార్, సైబర్ నిపుణులు శఆర్. అంజనేయులు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కేయూసిఈటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్సెస్ (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం భాగంగా సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం సైబర్ క్రైమ్ విభాగంతో కలిసి నిర్వహించారు, ఆన్‌లైన్ గేమ్స్, క్రిప్టో కరెన్సీ, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్లు, వాట్సాప్ మోసాలు, క్యూ ఆర్ కోడ్ మోసాలు వంటి అంశాలు పై అవగాహనా కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, ఎన్ఎస్సెస్ ప్రోగ్రామ్ అధికారులు డా.డి. సైలజా, డా. ఎం.సౌజన్య పాల్గొన్నారు. అలాగే వ్యక్తిగత ఖాతాలు సురక్షితంగా ఉన్నాయో లేదో గుర్తించే విధానాలు, సైబర్ ముప్పుల నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# దేశంలోనే తొలి ప్రయోగం..

మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్‌లో భాగంగా ఈ అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ఉత్తర జిల్లాల నుంచి నగరంలోకి వచ్చే వాహనదారులకు ప్రయాణం సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "యాక్టివ్‌గా ఉన్న ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద అండర్‌పాస్ నిర్మించడం దేశంలోనే ఇది తొలిసారి. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదు. దీనికోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అనుమతులు సాధించాం. పనులు కూడా ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి," అని వివరించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ఆయన అన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా హైదరాబాద్ నగరాన్ని ఢిల్లీ, ముంబైల వలె తీవ్రమైన ట్రాఫిక్, కాలుష్య సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లతో నగరంలో మౌలిక వసతులను పటిష్టం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# సర్వర్లలో సాంకేతిక లోపం

**తెలంగాణలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. ప్రధాన సర్వర్లలో సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. స్లాట్ బుకింగ్, చలాన్ల చెల్లింపులు పూర్తిగా ఆగిపోయాయి. స్లాట్ బుక్ చేసుకున్నవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్లాట్ బుకింగ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఈ-కేవైసీ ప్రక్రియతో పాటు అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయి. భూబదలాయింపు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. స్లాట్లు బుక్ చేసుకున్నవారు, కొనుగోలుదారులు, విక్రేతలు ఉదయం నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రధాన సర్వర్లలో సాంకేతిక లోపం తలెత్తిన నేపథ్యంలో, అధికారులు సాంకేతిక బృందాలను రంగంలోకి దింపారు. సర్వర్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇది పరిష్కారంలేని సమస్య: కాంగ్రెస్ పార్టీని వీడటంపై జీవన్ రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తాను పార్టీ వీడటాన్ని ఉద్దేశించి, జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది పరిష్కారం లేని (పార్టీని వీడటం) సమస్యగా అభివర్ణించారు. ఈ సమస్యకు పరిష్కారం తన వద్దలేదని, అలాగే కాంగ్రెస్ వద్ద కూడా లేదని వ్యాఖ్యానించారు. రేపు ఉదయం అందరూ స్థానిక బండారి గార్డెన్‌కు రావాలని కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తు పయనం ఎలా ఉంటుందో తెలియదని అన్నారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని, తాను పార్టీ వీడి వెళుతున్నానని తెలిసి, ఇలా వచ్చి అలా వెళు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ స్వపక్షంతో యుద్ధం చేయలేనని అన్నారు. రేపు తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని వెల్లడించారు. సమస్య పరిష్కరించలేని స్థాయికి చేరుకుందని, అందుకు కారకులు ఎవరో కూడా గుర్తించాలని అన్నారు. తాను పార్టీ మారడం కాస్త ఇబ్బందికర అంశమే అన్నారు. రేపు రాజకీయంగా ఏదో నిర్ణయం తీసుకుంటానని అన్నారు. తన నిర్ణయం దైవనిర్ణయంగా ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో తనది పూలబాట కాదని, ముళ్లబాట అన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, మల్లు భట్టివిక్రమార్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన అధిష్ఠానం, తనను ఎందుకు నిర్లక్ష్యం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చెబుతున్నదేమిటి, చేస్తున్నదేమిటని నిలదీశారు. నాలుగు దశాబ్దాలుగా తన వెన్నంటి ఉండి, రాష్ట్రస్థాయిలో తనకు గుర్తింపు రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు అన్నారు. ఇలాంటి పార్టీని వీడటం ఇబ్బందికరమే అన్నారు. జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు వరుసగా ఆయనను కలుస్తున్నారు. ఈరోజు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జగిత్యాలలో జీవన్ రెడ్డితో సమావేశమయ్యారు. పార్టీని వీడవద్దని కోరారు. కానీ జీవన్ రెడ్డి మాత్రం పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు.

# క్షయ నిర్మూలనపై కమలాపూర్‌లో భారీ అవగాహన ర్యాలీ

**"మనం క్షయను అంతం చేయగలము" నినాదంతో ప్రజల్లో చైతన్యం**

**కమలాపూర్, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సి) ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "మనం క్షయను అంతం చేయగలము" (ఎస్! వీ కెన్ ఎండ్ టీబీ) అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీ ర్యాలీ, సదస్సు నిర్వహించి ప్రజల్లో క్షయ వ్యాధిపై అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని స్థానిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులు జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు ప్లకార్డులు, నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి విధానం, నివారణ చర్యలు, చికిత్స పద్ధతులపై స్పష్టమైన సందేశాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, అయితే రోగులు నిర్దేశించిన కాలానికి క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. చికిత్సను మధ్యలో ఆపితే వ్యాధి మళ్లీ తీవ్రమవుతుందని హెచ్చరించారు. డాక్టర్ మాధవి, డాక్టర్ మానస మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డాట్స్ విధానం ద్వారా రోగులకు నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందిస్తారని, నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా రోగులకు పౌష్టికాహారం కోసం



ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నట్లు వివరించారు. టీబీ నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తు గుర్తింపు ద్వారా వ్యాధిని త్వరగా నియంత్రించవచ్చని అన్నారు. హెచ్.ఈ.ఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణారెడ్డి, అమృత మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం వివక్ష చూపకూడదని, వారికి మానసికంగా తోడ్పాటు అందించాలని కోరారు. వ్యాధిగ్రస్తులను దూరంగా పెట్టడం కాకుండా ఆదరించడం ద్వారా వారు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. స్టాఫ్ నర్సులు ప్రమీల, సుమేరా, సరిత మందులు ఎలా వాడాలి, వ్యక్తిగత పరిశుభ్రత ఎలా పాటించాలి, దగ్గు సమయంలో జాగ్రత్తలు ఏమిటి వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మాధవి, డాక్టర్ మానస, హెచ్.ఈ.ఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణారెడ్డి, అమృత, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, స్టాఫ్ నర్సులు ప్రమీల, సుమేరా, సరిత, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము, రవీందర్, ఆశా కార్యకర్తలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ నేపథ్యంలో ఉద్రిక్తత

**బీఆర్ఎస్ నేతల అరెస్టులు**



**వరంగల్, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రకటించిన చలో అసెంబ్లీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యగా తెల్లవారుజామునే ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఉదయం 4 గంటలకే గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్, తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోరిక రమేష్ నివాసానికి చేరుకున్న సుబేదారి పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. తన అరెస్టుపై స్పందించిన జోరిక రమేష్, "నేను ఎలాంటి పిలుపునివ్వలేదు, నన్నెందుకు అరెస్ట్ చేస్తున్నారు?" అంటూ పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం. అదే సమయంలో బొల్లికొండ వీరేందర్, మాచర్ల శరత్ చంద్రతో పాటు మరికొందరు నాయకులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో నిరసనలకు పిలుపునిచ్చిన వారికంటే బీఆర్ఎస్ నాయకులనే లక్ష్యంగా చేసుకుని పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. పోలీసుల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చలో అసెంబ్లీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచినట్లు సమాచారం.

## పోగొట్టుకున్న మొబైల్ రికవరీ బాధితుడికి అప్పగింత




**మంగపేట మార్చి 24: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం పోలీస్ స్టేషన్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీసే క్రమంలో మంగపేట పోలీసులు మరో విజయాన్ని సాధించారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మంగపేట ఎస్సై టి.వి.ఆర్. సూరి ఆధ్వర్యంలో సిబ్బంది ఒక విలువైన మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి మంగళవారం నాడు బాధితుడికి అందజేశారు.?ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన నరసింగుల అనిల్ (తండ్రి: లింగయ్య) గత జనవరి 20, 2026న తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. బాధితుడు మంగపేట పోలీసులను ఆశ్రయించగా, ఎస్సై టీవీఆర్ సూరి సూచనల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రికవరీ ప్రక్రియ: స్టేషన్ లోని సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ ఎన్. సురేష్ (పి సి 205) కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్ సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో మొబైల్ ఐఎంఈఐ (ఐ యం ఈ ఐ ) నంబర్‌ను బ్లాక్ చేసి నిఘా ఉంచారు. సాంకేతిక ఆధారాల సాయంతో ఫోన్ ఉన్న చోటును గుర్తించి, దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను మార్చి 24న పోలీస్ స్టేషన్‌లో బాధితుడు అనిల్‌కు పోలీసులు అధికారికంగా అప్పగించారు.?ఎస్సై సూచనలు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే కంగారు పడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే స్వయంగా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. గవర్నమెంట్. ఇన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ఫోన్ దుర్వినియోగం కాకుండా అడ్డుకోవచ్చని మరియు రికవరీ సులభమవుతుందని తెలిపారు. కృషి చేసిన ఎన్. సురేష్ (పి సి 205) మరియు ఇతర సిబ్బందిని ఎస్సై అభినందించారు. తన ఫోన్‌ను వెతికి ఇచ్చినందుకు బాధితుడు అనిల్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
**వరంగల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో జన గణన ఛార్జ్ క్లర్క్, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ పిలుపు నేపథ్యంలో బైరన్‌పల్లిలో జట్టి రాజేందర్ అరెస్టు

**కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్వీ ఆందోళన**



**హసన్‌పర్తి, మార్చి 24, 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఒత్తిడి తీసుకురావడానికి బీఆర్ఎస్వీ పిలుపునిచ్చిన చలో అసెంబ్లీ" కార్యక్రమం నేపథ్యంలో హసన్‌పర్తి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బైరన్‌పల్లి గ్రామంలో కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జి జట్టి రాజేందర్‌ను పోలీసులు మంగళవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా జట్టి రాజేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు మరియు 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష విద్యార్థి నాయకుడిగా ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం తమ హక్కు అని పేర్కొన్న ఆయన, ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాన్ని మరింత విస్తరింపజేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం హామీల అమలులో విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఇక పోలీసులు మాత్రం శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా ఈ అరెస్టులు చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో బైరన్‌పల్లి గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## గిరిజన అభ్యర్థులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

### సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానం

**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఐటిడిఏ, ఏటూరునాగారం ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పరిధిలోని డిగ్రీ పూర్తి చేసిన గిరిజన అభ్యర్థులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం ప్రత్యేక ఫౌండేషన్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి తెలిపారు. గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్, రైల్వేస్, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను హన్మకొండలోని టి.డబ్ల్యూ స్టడీ సర్కిల్ (పి.ఇ.టి.సి)లో నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేయడానికి అనుభవం కలిగిన శిక్షణ సంస్థల నుంచి ప్రతిపాదనలు (కొటేషన్లు) ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణ సంస్థలు కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండడం, గతంలో మంచి ఫలితాలు సాధించడం, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు గిరిజన సంక్షేమ శాఖతో కలిసి పని చేసిన అనుభవం కలిగి ఉండడం వంటి అర్హతలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే హన్మకొండలో శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అర్హతలు కలిగిన సంస్థలు తమ ప్రతిపాదనలు ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు టి.డబ్ల్యూ స్టడీ సర్కిల్ (పి.ఇ.టి.సి), హన్మకొండలో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఐటిడిఏ, ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఎఓ పరశురాములు సెల్ నెంబర్ 9849736850ను సంప్రదించాలని సూచించారు.

## పాలకుర్తి శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.15.32 లక్షలు

**పాలకుర్తి, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ద్వారా రూ.15,32,767 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2026 జనవరి 2 నుండి మార్చి 24 వరకు భక్తులు సమర్పించిన 80 రోజుల కానుకలను ఆలయ కళ్యాణ మండపంలో లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ లెక్కింపులో నగదు రూపంలో రూ.15,32,767తో పాటు మిశ్రమ బంగారం 2 గ్రాములు 110 మిల్లీగ్రాములు, మిశ్రమ వెండి 500 గ్రాములు, ఒక యూఎస్ డాలర్, ఇంగ్లాండ్ కరెన్సీ (10 పౌండ్లు) కూడా వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, ఆలయ సిబ్బంది, శ్రీ సోమేశ్వర రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రత్యేక వైద్య శిబిర సేవలను వినియోగించుకోవాలి

డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య, కార్పొరేటర్ డాక్టర్ సర్తాజ్ బేగం






**హన్మకొండ, 24, మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సేవలను పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య, 48వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సర్తాజ్ బేగం హాజరయ్యారు. వారు శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. శిబిరంలో ఎంజీఎం ఆసుపత్రికి చెందిన 6 మంది స్పెషలిస్ట్ వైద్యులు వివిధ విభాగాల్లో సేవలందించారు. రోగులను సమగ్రంగా పరీక్షించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందించడంతో పాటు, మరింత చికిత్స అవసరమైన కేసులను గుర్తించి ఉన్నత వైద్య సంస్థలకు రిఫర్ చేశారు. అలాగే రిఫర్ చేసిన రోగుల వివరాలను నమోదు చేసి వారికి ఫాలోఅప్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 102 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, పలువురికి ల్యాబ్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సను తక్షణమే అందించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ, ప్రజలు ఇలాంటి ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్పొరేటర్ డాక్టర్ సర్తాజ్ బేగం మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అవసరమైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్.ఓ ప్రసన్న కుమార్, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా హిందూ సమ్మేళనానికి సన్నాహాలు : విస్తృత కమిటీ ఏర్పాటు



**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తిలో హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహక సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న హిందూ సమ్మేళనాల శ్రేణిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ మహానగర సంపర్క ప్రముఖ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంద శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై సమ్మేళనాల ప్రాధాన్యత, సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ అవసరాన్ని వివరించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మేళనాన్ని సమగ్రంగా నిర్వహించేందుకు హసన్‌పర్తి నగర బస్తి హిందూ సమ్మేళన సమితిని ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడిగా తలకొక్కల సుభాష్, గౌరవ అధ్యక్షుడిగా పిట్టల కుమారస్వామి ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా తాళ్ల శ్యాంసుందర్, లింగారెడ్డి, గంట నాగేష్, తాళ్ల సంపత్, దాట్ల సునీల్, మానుపాటి తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. కోశాధికారులుగా చెన్నూరి రవీందర్, సత్కూరి సంతోష్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్ ఎంపిక కాగా, కార్యదర్శులుగా మానుపాటి తిరుపతి, వేల్పుల మహేందర్, నలిగేటి అనిల్ కుమార్, పాపిశెట్టి అభిలాష్, కర్ణకంటి రాకేష్, ఇమ్మడి కరుణాకర్, మట్టెడ సుమన్, మారం తిరుపతి, కోడెం సందీప్, మౌటం కిరణ్ కుమార్ తదితరులు బాధ్యతలు చేపట్టారు. అలాగే గౌరవ సలహాదారులుగా గురుమూర్తి శివకుమార్, పాపిశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, శీలం పృథ్వీరాజ్, పి.ఆర్. రెడ్డి, కనిపర్తి కిరణ్, పుల్లదుర్గారాం, బొక్క కుమారస్వామి వంటి ప్రముఖులను నియమించారు. కమిటీ సభ్యులు సమ్మేళనం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై చర్చించి కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాబోయే ఏప్రిల్ 18వ తేదీన హసన్‌పర్తి ప్రాంగణంలో హిందూ సమ్మేళనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ప్రజలు, యువత, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సుజాత విద్యా నికేతన్ కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాం కర్ణకు పర్యావరణ స్పెషల్ జ్యూరీ అవార్డు



**హన్మకొండ/ హసన్‌పర్తి, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అటవీ శాఖ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన ఈ వేడుకలో పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేసిన వ్యక్తులు, విద్యాసంస్థలకు గౌరవాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద (ఐఏఎస్) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అటవీశాఖ అధికారి మనోజ్ అగర్వాల్ (ఐఎఫ్ఎస్), అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి శ్యాం ప్రసాద్ తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తిలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాం కర్ణకి పర్యావరణ స్పెషల్ జ్యూరీ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. గత 35 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేశారు. శాంతారాం కర్ణ పాఠశాలలో ఏర్పాటు చేసిన పర్యావరణ మిత్ర యూనిట్ ద్వారా విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం కల్పిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 40 వేల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా, జల సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు తవ్వించడం, చెరువుల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు కృషి చేశారు. అదేవిధంగా గణేష్ చవితి సందర్భంగా 40 వేల మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ హిత సంప్రదాయాలను ప్రోత్సహించారు. ధరిత్రీ దినోత్సవం, పర్యావరణ హిత రంగోలి, కాలుష్య రహిత హోలీ, దీపావళి వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలో కూడా పర్యావరణంపై అవగాహన పెంపొందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సుమారు 50 వేలకుపైగా అవార్డులు అందుకోవడం విశేషం. ఇంతటి అవార్డులు సాధించిన భారతదేశంలోనే ఏకైక పాఠశాలగా సుజాత విద్యా నికేతన్ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇక ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో కూడా సుజాత విద్యా నికేతన్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి టీ. కార్తీక ప్రథమ బహుమతి సాధించగా, 8వ తరగతి విద్యార్థిని ఎండి రుక్సానా ద్వితీయ బహుమతి అందుకుంది. చిత్రలేఖన పోటీలో 8వ తరగతి విద్యార్థి ఎం. రామ్ తేజ్ ప్రథమ బహుమతి, 9వ తరగతి విద్యార్థి ఎండి యాకూబ్ పాషా ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న మరో 25 మంది విద్యార్థులకు కూడా కలెక్టర్ చేతుల మీదుగా షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. పర్యావరణ స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆకుతోట శాంతారాం కర్ణని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణతో పాటు జూపాక నాగరాజు, ఏ వెంకట్, ఈ వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్, ఈ రాధాకుమారి, సబిహా, మానస, వై అరుణ, డి గీత, జి సంధ్య, సిహెచ్ సంధ్య, ఎల్ సరిత, పి సుధారాణి, పి మౌనిక, పి ప్రవళిక, కే లావణ్య, జీ దేవిక, దివ్య, సిహెచ్ సుచిత్ర, స్వాతి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## క్షయ రహిత జిల్లా కోసం సమిష్టి కృషి అవసరం: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి






**హన్మకొండ, మార్చి 24, 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాను క్షయ (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీబీ బాధితులకు పౌష్టికాహార న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడంతో పాటు స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, హైరిస్క్ గ్రామాల్లో వంద శాతం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అత్యంత అవసరమని తెలిపారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ ఆస్పత్రులు, సంస్థలు అందిస్తున్న పౌష్టికాహార సహాయం అభినందనీయమని పేర్కొన్నారు. సరైన మందులు, పోషకాహారం తీసుకుంటే టీబీ పూర్తిగా నయం అవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే ఏడాది ప్రపంచ క్షయ దినోత్సవం నాటికి హనుమకొండను “టీబీ ముక్త్ జిల్లా”గా ప్రకటించే లక్ష్యంతో అందరూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలతో కలిసి టీబీ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందించిన ఆదిత్య హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్, చక్రవర్తి హాస్పిటల్, ప్రతిమ రిలీఫ్, ప్రశాంతి హాస్పిటల్, శ్రీ చక్ర ఆస్పత్రి ప్రతినిధులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. అలాగే టీబీ నియంత్రణలో విశేష కృషి చేసిన సిబ్బంది, టీబీ చాంపియన్లను సత్కరించారు. పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని, చికిత్స పూర్తిగా తీసుకోవాలని సూచించారు. చికిత్స కాలంలో పౌష్టికాహారం తీసుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన 2,492 హైరిస్క్ గ్రామాలలో హనుమకొండ జిల్లాలో 25 గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్‌రే, సీబీ నాట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2025లో జిల్లాలో 1,614 టీబీ కేసులు గుర్తించి చికిత్స అందించగా, 1,416 మంది పూర్తిగా కోలుకున్నారని తెలిపారు. అదేవిధంగా నిక్షయ్ పోషణ యోజన ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు టీబీ లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్సపై వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పెషలిస్ట్ వైద్య శిబిరంలో ఆరు విభాగాల నిపుణులైన వైద్యులు సేవలు అందించగా, అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలపై ‘ఛలో అసెంబ్లీ’

కలకోట్ల సుమన్ ముందస్తు అరెస్ట్





**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ‘ఛలో అసెంబ్లీ’ కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కలకోట్ల సుమన్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం 5 గంటల సమయంలో ఆయనను అదుపులోకి తీసుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కలకోట్ల సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే రెండున్నర సంవత్సరాలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని, నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. అలాగే మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికీ కూడా అందలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిస్థితుల్లో మార్పు లేదని, “ఎక్కడ వేసినా గొంగడి అక్కడే” అన్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సుమన్ డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీఆర్ఎస్వి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## ఏజెన్సీలోని నిరుపేద ఎస్సీ ఎస్టీలకు పోడు భూములకు పట్టాలివ్వండి

కలెక్టర్‌ను కోరిన దేవా నాయక్

**ఏటూరునాగారం మార్చి 24: జైభీమ్ న్యూస్**



ములుగు ఏజెన్సీలో తర తరాలుగా పేదలు పోడు భూములను కొట్టుకొని వ్యయసాయం చేస్తున్న పేద ఎస్సి ఎస్టీల రైతులకు పట్టాలి వ్వాలని. ములుగు జిల్లా కలెక్టర్ ను టీడీపీ ములుగు జిల్లా నాయకులు దేవా నాయక్ విజ్ఞప్తి చేశారు.ఎన్నో ఏళ్ల తరబడి భూములను ఎస్సి ఎస్టీ పేద ప్రజలు దున్నుకొని బ్రతుకుచున్నారు కానీ కొంతమంది రాజకీయ నాయకులు అడవులు తరిగి పోతున్నాయని పర్యావరణం దెబ్బతింటుందని సాకులు చూపిస్తూ పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేయడం అందులో మొక్కలు నాటడం చేయడం బాధాకరం నిరు పేదలు ఎకరం రెండెకరాలుమాత్రమే పోడుకొట్టుకొని వ్యవసాయం చేస్తూ వారి పిల్లలను సాదు కొంటున్నారు కానీ ఈ రాష్ట్రం కానీ గో త్తికోయలు వచ్చి అడవులను పూర్తిగా నాశనం చేస్తున్నారు వారి జోలికి మాత్రం ఫారెస్ట్ అధికారులు వెళ్ళడం లేదు ఇక్కడ తరతరాలుగా బ్రతుకుచున్న వారిని కాదని నిన్న మొన్నవచ్చిన గొత్తి కోయలకు ప్రభుత్వం మద్దతు తెలుపడమేమిటి ఇక్కడి ఎస్సి లకు ఆదివాసీ గిరిజనులకు ఒక న్యాయం గొత్తి కోయలకు ఒక న్యాయమా ప్రభుత్వాలు ఇక్కడ ఎన్నో ఏళ్ల తరబడి బ్రతుకు చున్న ఎస్సీ ఎస్టీ బీసీ వారికి ప్రాధాన్యత కల్పించి ప్రతి ఒక్కరికీ పోడు పట్టాలు ఇవ్వాలని దేవా నాయక్ కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

# టిబి రహిత సమాజం కోసం మెడికేర్ మారథాన్







**- హనుమకొండలో అవగాహన ర్యాలీ**

**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికేర్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అవగాహన మారథాన్, ర్యాలీ, ఆరోగ్య సలహా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నప్ప రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బిల్లా మహేందర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఎంబిబిఎస్, పారామెడికల్, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మారథాన్‌లో ఉత్సాహంగా నడిచారు. హంటర్ రోడ్డంతా విద్యార్థులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని "అవును, మనం టిబిని అంతం చేయగలం" అనే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) థీమ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ ర్యాలీ ద్వారా క్షయ వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగిస్తూ, ముందస్తు జాగ్రత్తలు, చికిత్స అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ రఘు మాట్లాడుతూ, క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేయకూడదని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. కేవలం దీర్ఘకాలిక దగ్గు మాత్రమే కాకుండా ఆకలి తగ్గడం, సాయంత్రం సమయంలో జ్వరం రావడం, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపించినప్పుడే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సమయానికి పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచించిన చికిత్సను పూర్తిగా పాటిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని ఆయన వివరించారు. అలాగే సమాజంలో క్షయ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకుండా, వారికి మద్దతు ఇవ్వాలని, సరైన పోషకాహారం, విశ్రాంతి, మందుల పట్ల క్రమశిక్షణతో వ్యవహరించడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోగులకు పౌష్టికాహారంపై ప్రత్యేక సూచనలు అందించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పుష్ప సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని క్షయ నిర్మూలన దిశగా తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు.




# సంపాదనకు మరిగిన "సార్" కదలడు

**పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో అవినీతి ఆరోపణలు తీవ్రం**

**ఆ ఆసుపత్రిలో ఆయన మాటే శాసనం!**

**కమిషన్ లేకుండా ఏ ఫైల్ కదలదు!**

**ఎన్ని ఆరోపణలు వచ్చినా చర్యలు ఎందుకు లేవు?**

**ఆ సార్ అంటే ఎవరికి అంత ప్రేమ**

**పరకాల / జై భీమ్ న్యూస్:**

పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి... పేరు మాత్రం ప్రజల సేవ కోసం. కానీ ప్రస్తుతం అక్కడి పరిస్థితులు ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. ఉచిత వైద్య సేవలు అందించాల్సిన ఈ ఆసుపత్రి, కొంతమంది చేతుల్లో బందీ అయిపోయిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఒకే ఒక్క సిబ్బంది చుట్టూ మొత్తం వ్యవస్థ తిరుగుతోందనే విషయం ఇప్పుడు పట్టణంలో పెద్ద చర్చగా మారింది. ఆసుపత్రిలో టెండర్ల నుంచి రోజువారీ పనుల వరకు -- ఏ పని జరగాలన్నా ఆ సారు అనుమతి తప్పనిసరి అనే పరిస్థితి నెలకొంది. చిన్న స్థాయి ఉద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు -- ప్రతి ఒక్కరూ అదే వ్యక్తి చుట్టూ తిరగాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. అధికారికంగా సాధారణ ఉద్యోగి అయినప్పటికీ, వాస్తవానికి సూపరింటెండెంట్ కంటే ఎక్కువ అధికారంతో వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**"ఆయన లేకుండా ఏ ఫైల్ కదలదు... ఆయన చెప్పిందే ఫైనల్..." -- ఇవి అక్కడి సిబ్బంది మాటలు.**

సర్వీస్ రికార్డులు నమోదు చేయడం నుంచి సిక్లీవులు, చైల్డ్ కేర్ లీవులు, సరెండర్ లీవులు వంటి ఉద్యోగుల హక్కులకు సంబంధించిన ఫైళ్ల వరకు -- ప్రతి దాంట్లోనూ కమిషన్ లేకుండా పని జరగదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక చిన్న పని కూడా చేయించుకోవాలంటే డబ్బులు తప్పనిసరి అవుతున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే -- ఐటీ సాలరీ రిటర్న్ ఫైళ్లను సిద్ధం చేయడానికి కూడా ఉద్యోగుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది కేవలం అవినీతి మాత్రమే కాదు, ఒక వ్యక్తి చేతుల్లో మొత్తం వ్యవస్థ కేంద్రీకృతమైందనే సంకేతాలను ఇస్తోంది.

**ఎంప్లాయ్ ఐడీల వ్యవహారం - ఏళ్ల తరబడి పెండింగ్!**

2011 నుండి 2021 మధ్యలో జాయిన్ అయిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఎంప్లాయ్ ఐడీలు సంవత్సరాల పాటు ఆలస్యం చేయబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జనరల్ ట్రాన్స్ఫర్లు జరగడానికి ముందు వరకు ఈ ఐడీలు ఎందుకు ఇంతకాలం పెండింగ్‌లో ఉంచారు? ఈ ఆలస్యంతో అనేక మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు, మనోవేదన అనుభవించినట్లు తెలుస్తోంది. ఈ ఫైళ్లు ఎందుకు సంవత్సరాల పాటు ఒకే చోట నిలిచిపోయాయి? దీనిపై లోతైన విచారణ అవసరమని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగులే ఇలాంటి ఇబ్బందులు పడుతుంటే, ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడం కష్టం కాదు. ఇప్పటికే రోగులు కూడా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. "పేదలకు ఉచితంగా సేవలు అందించాల్సిన చోట కూడా డబ్బులు అడిగితే, మేమెక్కడికి వెళ్లాలి?" అని వారు ప్రశ్నిస్తున్నారు. పరకాల ప్రజలకు తమ ఎమ్మెల్యే పై మంచి నమ్మకం ఉంది. ఆయన నాయకత్వంలో ప్రభుత్వ కార్యాలయాలు పారదర్శకంగా పనిచేస్తాయని వారు విశ్వసిస్తున్నారు. కానీ ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలు ఆ నమ్మకాన్ని కదిలిస్తున్నాయి. "ఇది నిజంగా ప్రభుత్వ ఆసుపత్రేనా? లేక వ్యక్తిగత రాజ్యమా?" అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అనేక అధికారులు మారినా, ఈ సారు మాత్రం కదలకపోవడం అనుమానాలకు తావిస్తోంది. "ఎవరి అండ ఉంది?" "ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" "ఎందుకు విచారణ జరగడం లేదు?" అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల నోట నినాదాలుగా మారాయి. పేదలకు ఆశ్రయం కావాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, ఇప్పుడు డబ్బులు ఉన్నవారికే సేవలు అందించే స్థితికి చేరిందనే విమర్శలు వస్తున్నాయి. ఇది కేవలం అవినీతి సమస్య మాత్రమే కాదు -- సామాన్య ప్రజల హక్కులపై జరుగుతున్న దాడిగా ప్రజలు భావిస్తున్నారు. ఈ అంశం ఇప్పటికే పత్రికలు, వార్తల్లో వచ్చినప్పటికీ, ఎటువంటి మార్పు కనిపించకపోవడం బాధాకరం. మీడియా వెలుగులోకి తీసుకొచ్చినా, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పరిస్థితిని మరింత దిగజార్చిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పరకాల పట్టణంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఉద్యోగులు, ప్రజలు కలిసి ఈ వ్యవస్థపై గళమెత్తుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపి, నిజాలను బయటపెట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై వెంటనే స్పందించి, ప్రజలకు న్యాయం చేయాలని అందరూ ఆశతో ఎదురుచూస్తున్నారు.

**ఇది కేవలం ఒక ఆసుపత్రి సమస్య కాదు...**

ప్రజల విశ్వాసం, ప్రభుత్వ నమ్మకం, వ్యవస్థ గౌరవం - ఇవన్నింటికీ ఇది ఒక పరీక్షగా మారింది.

**ప్రజల గళం గట్టిగా వినిపిస్తోంది:**

"ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు పొందడానికి డబ్బులు ఎందుకు ఇవ్వాలి? ప్రజల కోసం ఉన్న వ్యవస్థ నిజంగా ప్రజలకే పనిచేయాలా... లేక కొందరికి మాత్రమేనా?"

# భూసేకరణ భూముల రికార్డుల నవీకరణకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో భూసేకరణ చట్టం కింద సేకరించిన ప్రతి భూమి వివరాలను తప్పనిసరిగా రెవెన్యూ రికార్డుల్లో నవీకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణ అనంతరం రికార్డుల అప్‌డేషన్‌పై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అనేక ప్రాజెక్టుల కోసం భూసేకరణ పూర్తయినప్పటికీ, ఇంకా చాలావరకు భూములు పాత పట్టాదారుల పేర్లతోనే రెవెన్యూ రికార్డుల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. అలాంటి భూములను వెంటనే గుర్తించి, సంబంధిత ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ భూమిగా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణ తర్వాత రికార్డుల నవీకరణలో నిర్లక్ష్యం



చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్చరించారు. ఈ ప్రక్రియపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని, అమలులో పురోగతి నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు జ్యోతి వరలక్ష్మి దేవి, ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్, నాయబ్ తహసీల్దార్లు సంతోష్ కుమార్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం



**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం భాగంగా సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైబర్ క్రైమ్ విభాగంతో కలిసి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సబ్‌ఇన్‌స్పెక్టర్ వి. చరణ్ కుమార్, సైబర్ నిపుణుడు ఆర్. అంజనేయులు హాజరై విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ డి. సైలజ, డాక్టర్ ఎం. సౌజన్య కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ఆన్‌లైన్ గేమ్స్, క్రిప్టో కరెన్సీ, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్, వాట్సాప్ స్కామ్స్, క్యూ ఆర్ కోడ్ మోసాలు వంటి అంశాల వల్ల సైబర్ నేరాలు ఎలా పెరుగుతున్నాయో వివరించారు. వ్యక్తిగత ఖాతాలు సురక్షితంగా ఉన్నాయా లేదా గుర్తించే విధానాలు, సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, తెలియని కాల్స్, సందేశాలపై స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.

# ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు

**భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ రాజకుమార్ తిరుపతి రాజు ఆధ్వర్యంలో**



**ములుగు జిల్లా మార్చి 24:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లాలో ఈ రోజు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబ యజమానికి 5లక్షల రూపాయలతో జీవిత బీమా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సెంటర్ లో భారత రాజ్యంగా పరిరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలోని యజమానికి 5 లక్షల రూపాయలు జీవిత బీమా పథకం అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటుందని ఇలాంటి గొప్ప పథకాన్ని అమలు చేస్తున్నందుకు సంతోషంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధనవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,చైర్మన్లు, డైరెక్టర్లు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన పెరికేడు విద్యార్థులు

**జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన వరంగల్ క్రీడాకారులు**



**మార్చి 24 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /రాయపర్తి)**

తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో వరంగల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వోక్సెన్ యూనివర్సిటీ వేదికగా జరిగిన ఈ పోటీల్లో జెడప్ హెచ్ యస్ పెరికేడు పాఠశాలకు చెందిన విద్యార్థులు నిమ్మల శ్రావ్య, సుతారి లాస్య శ్రీ, బండపెల్లి అపర్ణ, బండి సాత్విక, ఆళ్ల గణేష్ పాల్గొని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిత్తింటి శ్రీనివాసులు ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, నరేందర్, సమ్మయ్య, శ్రీదేవి, జగన్మోహన్, పీడీ సందీప్ విద్యార్థులను అభినందించారు. గ్రామ సర్పంచ్ తీగల సాయిలు, ఉప సర్పంచ్ రమేష్, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కూడా విద్యార్థుల విజయాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో ముందంజలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మార్చ్ 26న తెలంగాణ బంద్‌కు పిడిఎస్యు పిలుపు

విద్యా రంగానికి 20శాతం బడ్జెట్ కేటాయింపు డిమాండ్




**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజులు తక్షణమే విడుదల చేయాలని, విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ మార్చ్ 26న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 8 శాతం నిధులు మాత్రమే కేటాయించడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు, మేధావులు పలు మార్లు విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా, సుమారు రూ.8500 కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేట్ కాలేజీల్లో డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, పీజీ చదువులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయని, మొత్తం ఫీజు చెల్లించిన తరువాతే సర్టిఫికెట్లు ఇస్తామని ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఆర్థికంగా, విద్యాపరంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 26న జరగనున్న బంద్‌ను విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్, మహేష్, యూనివర్సిటీ నాయకులు రాంబాబు, వెంకటేష్, అశోక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం మహమ్మారి: ప్రజా ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్న నిర్లక్ష్యం

**హైద్రాబాద్, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



ఆహారం మనిషి జీవితానికి మూలాధారం. అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించే భారతీయ సంప్రదాయంలో ఆహారానికి అత్యున్నత ప్రాధాన్యం ఉంది. కానీ నేటి కాలంలో అదే ఆహారం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కల్తీ ఆహారం విస్తృతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం తాగే పాలు నుంచి రాత్రి తినే భోజనం వరకు దాదాపు ప్రతి ఆహార పదార్థం కలుషితమవుతున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూనెలు, పాలు, నెయ్యి, తేనె, కారం, పప్పులు, పన్నీరు, బట్టర్, త్రాగునీరు వంటి నిత్యావసర వస్తువుల్లో కల్తీ జరుగుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ముఖ్యంగా అధిక ధర కలిగిన వస్తువుల్లో కల్తీ మరింత ఎక్కువగా జరుగుతుండటం గమనార్హం. ఆహార కలుషితానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఒకటి ఉత్పత్తి దశలోనే రసాయనాలు, పురుగుమందులు అధికంగా వాడటం వల్ల కలిగే కాలుష్యం. రెండవది ప్రాసెసింగ్ సమయంలో రంగులు, పాలిష్‌లు, నిల్వ కోసం హానికర రసాయనాలు కలపడం. పప్పు దినుస్సులను తాజాగా కనిపించేలా జంతు కొవ్వుతో పాలిష్ చేయడం, నిల్వ కోసం కెమికల్స్ ఉపయోగించడం వంటి చర్యలు ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రత్యేకంగా కంది పప్పులో "మేటానిల్ ఎల్లో" వంటి నిషేధిత రసాయనాలు కలపడం వల్ల నరాల బలహీనత వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కారం స్థానంలో ఇటుక పొడి, ఉప్పులో టాల్కమ్ పౌడర్ అవశేషాలు, మిరియాలలో బొప్పాయి విత్తనాలు కలపడం వంటి ఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయి. ఖరీదైన కుంకుమపువ్వును కూడా నకిలీ రంగులతో తయారు చేసి మార్కెట్లో విక్రయించడం జరుగుతోంది. పిల్లలు ఎక్కువగా ఇష్టపడే ఐస్‌క్రీంల తయారీలో కూడా ఇథైల్ అసిటేట్, అమిల్ అసిటేట్ వంటి హానికర రసాయనాల వినియోగం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఇవి శ్వాసకోశం, గుండె, మూత్రపిండాలకు హానికరమని నిపుణులు చెబుతున్నారు. అలాగే పాలలో డిటర్జెంట్, యూరియా కలపడం, వాటితో తయారయ్యే పన్నీరు, కోవా వంటి పదార్థాలు కూడా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన తనిఖీల్లో పరిస్థితి ఎంత భయానకంగా ఉందో బయటపడింది. జీయగూడలో కుళ్లిపోయిన కూరగాయలతో తయారు చేసిన పచ్చళ్లు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకోగా, మంగళహాట్ ప్రాంతంలో కుళ్లిన మాంసం, కెమికల్ పెరుగు, కల్తీ అల్లం–వెల్లుల్లి పేస్ట్, హలీమ్ వంటి పదార్థాలు గుర్తించారు. మరో చోట వేల కిలోల కల్తీ పన్నీరు, పాడైన చికెన్‌ను అధికారులు పట్టుకున్నారు. ఇవన్నీ హోటళ్లు, రెస్టారెంట్లు, బార్‌లకు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యవస్థలు పెరగడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శలు ఉన్నాయి. క్లౌడ్ కిచెన్స్ ద్వారా పాత ఆహారాన్ని వేడి చేసి తక్షణ డెలివరీ పేరుతో పంపుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగాల కారణంగా ఇంటి వంటకు దూరమవుతున్న ప్రజలు బయట ఆహారంపై ఆధారపడటం కూడా ఈ సమస్యను పెంచుతోంది. దేశంలో ఆహార భద్రత కోసం పనిచేసే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఉన్నప్పటికీ, పర్యవేక్షణ లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఫుడ్ ఇన్స్పెక్టర్ల కొరత, సిబ్బంది తక్కువగా ఉండటం, నిరంతర తనిఖీల లోపం కారణంగా కల్తీ మాఫియా విస్తరిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఇటీవల కల్వకుంట్ల కవిత ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో అధికారులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. అయితే ఇవి తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా, నిరంతర పర్యవేక్షణగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకుని కల్తీకి పాల్పడుతున్న వారి లైసెన్సులను రద్దు చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం, స్ట్రీట్ ఫుడ్ కేంద్రాలు, హోటళ్లు, ఆన్‌లైన్ గోదాములపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, నాణ్యమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

# సాదుల ప్రసాద్ సౌందర్యల భూ ఆక్రమణ ఆపివేయాలి





కీర్తిశేషులు సాదుల ప్రసాద్ సతీమణి సౌందర్యకు మద్దతుగా. మంగపేట మండల తెలంగాణ ఉద్యమకారులు

**మంగపేట మార్చి 24: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం గంపోనీగూడెం వై జంక్షన్ లో ఉన్నటువంటి స్థలాన్ని ఈ రోజు గురువారం నాడు ఉద్యమకారుల సంఘం గాదే శ్రీనివాసచారి తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ అధ్యక్షతన అత్యవసర సమావేశం క్రింది చర్చనీ అంశంపై విచారించి పత్రిక ప్రకటన ఇవ్వడానికి నిర్ణయించినది శ్రీనివాస చారి మాట్లాడుతూ మంగపేట మండల ప్రజలకు సాదుల ప్రసాద్ కు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి విడదీయరాని బంధం ఉంది ఆ రోజుల్లో రాష్ట్ర సాధన కోసం కీలకమైన పాత్ర వహించినటువంటి సాదుల ప్రసాద్ s/o శ్రీ కిష్టయ్య, తేదీ 15- 9-1993 నాడు మంగపేట నివాసి "కీర్తిశేషులు" ఎక్కటి శేషారెడ్డి s/వో రామకృష్ణారెడ్డి వద్ద మూడు గుంటలు నివాస స్థలం సర్వేనెంబర్ 143 నందు కొనుగోలు చేయునైనది ఈ స్థలంపై కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ ముసుగులో తెలంగాణ రాష్ట్ర సాధన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కీర్తిశేషుల సాదుల ప్రసాద్ కొనుగోలు చేసిన భూమిలో టిడిపి జెండా గద్దె నిర్మాణం ద్వారా స్థల దురాక్రమణ చేసే ప్రయత్నాన్ని మానుకోవాలి. సౌందర్య మాట్లాడుతూ పూర్తి ఆధారాలు డాక్యుమెంట్స్ అన్ని ఉన్నాయి. అధికారులు కూడా స్పందించి న్యాయం చేయాలని కోరుచున్నాము. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం, వివిధ కుల సంఘాలతో సాదుల సౌందర్యకు,మద్దతుగా, తీవ్ర నిరసన కార్యక్రమాలు, చేపట్టడం జరుగుతుందని విన్నవించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం మండల కన్వీనర్ గాదే శ్రీనివాస చారి, మండల కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, చిలకమర్రి రాజేందర్, గూడ వాసుదేవమూర్తి, కోలగట్ల నరేష్ రెడ్డి,తో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు పిలుపు

కేయూ లైబ్రరీ ముందు పిడిఎస్యు స్మారక సభ ఘనంగా




**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా స్మారక సభను ఘనంగా నిర్వహించారు. మార్చి 23 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ వి. కావ్య, కో–కన్వీనర్ పి. అనూష మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగం దేశ యువతకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి, యువతరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో జరుగుతున్న మతోన్మాద రాజకీయాలపై వారు తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. విద్యా రంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయాల్లో సామాజిక శాస్త్రాల కోర్సులను తగ్గిస్తూ, మార్కెట్ ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులను లాభాపేక్షా వ్యవస్థకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా ఆధ్వర్యంలో జరుగుతున్న యుద్ధోన్మాద చర్యలను ఖండిస్తూ, ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలైన కుల, మత భేదాలు లేని సమానత్వ సమాజం కోసం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు కేయూ సహాయ కార్యదర్శి బి. గణేష్, నాయకులు అనిల్, ఈ. వీరన్న, సాయి, శ్రావణి, రజిత, సంధ్య, సారిక, ఉపేందర్, ప్రసాద్, సూర్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

రూ.11.50 లక్షల ఆదాయం

**కొట్టకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో నేడు హుండీ లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్స్పెక్టర్ అనిల్, దేవస్థానం ఈఓ కిషన్ రావు సమక్షంలో నిర్వహించారు. హుండీ లెక్కింపులో మొత్తం రూ.11,50,385 ఆదాయం నమోదైంది. ఇందులో నోట్ల రూపంలో రూ.10,47,020, నాణేల రూపంలో రూ.1,03,365 లభించాయి. అదనంగా 15 విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయి. భక్తులు సమర్పించిన వెండి, బంగారం వస్తువులను తిరిగి హుండీలోనే భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, హరి హర సేవాసమితి హన్మకొండ, శ్రీ శ్రీనివాస సేవా సమితి హన్మకొండ, సరస్వతి సేవాసమితి కొత్తకొండ సభ్యులు పాల్గొని నిర్వహణలో సహకరించారు.



# అసోసియేట్ ఎన్సీసీ అధికారులకు మేధో సదస్సు

దేశభక్తి, క్రమశిక్షణపై మార్గదర్శనం



**వరంగల్, 24 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు చెందిన ఎన్సీసీ అసోసియేట్ అధికారుల కోసం ప్రత్యేకంగా మేధో సదస్సు వరంగల్‌లోని లాల్ బహదూర్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. ఎన్సీసీ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నింబాల్కర్ (వీర్ చక్ర) పర్యవేక్షణలో జరిగింది. సుమారు 250 మందికి పైగా అసోసియేట్ ఎన్సీసీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్నల్ సచిన్ అన్నారావు నింబాల్కర్ మాట్లాడుతూ, ఎన్సీసీ శిక్షణ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత సైన్యంలో చేరడానికి ఎన్సీసీ ఒక రాజమార్గమని, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో అసోసియేట్ అధికారులు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. కార్గిల్ యుద్ధంలో టైగర్ హిల్స్ పై జాతీయ జెండాను ఎగురవేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, యువతలో ధైర్యసాహసాలను పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. రిపబ్లిక్ డే పరేడ్, జాతీయ సమైక్యతా శిబిరాలు, అడ్వెంచర్ క్యాంపులు, థల్ సైనిక్ క్యాంప్, నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ వంటి శిబిరాల్లో క్యాడెట్లను ప్రోత్సహించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ శిక్షణ సదస్సు సాయంత్రం 3 గంటల వరకు కొనసాగింది. వివిధ బెటాలియన్ల కమాండింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ఎన్సీసీలోని తాజా మార్పులు, శిక్షణ పద్ధతులు, ఉద్యోగ అవకాశాలు, ఎంపిక విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కల్నల్ ఎస్.ఎస్. రామదుర్రై, కల్నల్ పి.పి. కిషోర్, కల్నల్ సంజయ్ కుమార్ బత్రా, లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ తెన్నేటి, వింగ్ కమాండర్ ఆర్య తదితరులు శిక్షణ అందించారు. కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి. సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, లెఫ్టినెంట్ డాక్టర్ ఎస్. స్వామి, ఫ్లయింగ్ ఆఫీసర్లు సందీప్, ప్రసాద్, లెఫ్టినెంట్లు ఓంకార్, సబిత, కెప్టెన్ రణధీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 10వ తెలంగాణ బెటాలియన్, 8వ గర్ల్స్ బెటాలియన్, 4వ ఎయిర్ ఫోర్స్ బెటాలియన్, 1వ టెక్నికల్ బెటాలియన్, 11వ బెటాలియన్ ఖమ్మం నుంచి వచ్చిన అసోసియేట్ ఎన్సీసీ అధికారులు హాజరయ్యారు. అంతేకాకుండా, 2026 జనవరిలో జరిగిన ఢిల్లీ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న వరంగల్ గ్రూప్ క్యాడెట్లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ మేధో సదస్సు ద్వారా అసోసియేట్ ఎన్సీసీ అధికారులకు సమగ్ర శిక్షణ అందించడంతో పాటు, దేశ రక్షణకు సిద్ధంగా ఉండే శక్తివంతమైన యువతను తీర్చిదిద్దే దిశగా మార్గనిర్దేశం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఎంవీఐ అరెస్ట్

ఏసీబీ దాడిలో బండారం బయటపడింది

**ఖమ్మం జిల్లా/ వైరా, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వైరా ప్రాంతంలో అవినీతి వెలుగులోకి వచ్చింది. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) ప్రసాద్‌ను ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో, ఒక కాంట్రాక్టర్ నుండి నెలకు రూ. 24,800 లంచం డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. పెనుబల్లి నుంచి ఖమ్మం వరకు ఇటుకలు తరలించే నాలుగు ట్రాక్టర్లు, ఐదు టిప్పర్లకు అనుమతులు ఇవ్వాలంటే ఈ మొత్తాన్ని చెల్లించాలని ప్రసాద్ డిమాండ్ చేసినట్లు సమాచారం. కాంట్రాక్టర్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన లావాదేవీ సమయంలో దాడి చేసి, ప్రసాద్‌తో పాటు అతని ప్రైవేట్ అసిస్టెంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, ఒక్క టిప్పర్‌కు నెలకు రూ. 3,200, ఒక్క ట్రాక్టర్‌కు రూ. 2,200 చొప్పున లంచం వసూలు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ఈ ఘటనతో వైరా ప్రాంతంలో అవినీతి అధికారులపై ఏసీబీ నిఘా మరింత కట్టుదిట్టం అయిందని అధికారులు స్పష్టం చేశారు.

# మహిళల భద్రతకు ఫిర్యాదు ధైర్యమే తొలి అడుగు





**జాతీయ సదస్సులో డీసీపీ దారా కవిత పిలుపు**

**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మహిళల భద్రత, స్వాభిమాన రక్షణలో ఫిర్యాదు చేయడం కీలక పాత్ర పోషిస్తుందని హనుమకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దారా కవిత అన్నారు. పింగిళి ప్రభుత్వ డిగ్రీ పీజీ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండలో "డిగ్నిటీ అండ్ డ్రైవ్: ఫ్యూయలింగ్ ఉమెన్స్ సేఫ్టీ అండ్ గ్రోత్ ఇన్ ఇండియా" అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రూసా పీఎం ఉష (ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్), హైదరాబాద్ సహకారంతో కళాశాల ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ, మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ దారా కవిత మాట్లాడుతూ, మహిళలు తమకు ఎదురయ్యే అన్యాయాలపై మౌనం వహించకుండా, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. "ఫిర్యాదు చేయడం ప్రతి మహిళ హక్కు. వేధింపులు ఎదురైతే ఎవరైనా అయినా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని ఆమె స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, నార్కోటిక్స్ ఫిర్యాదులకు 1908, సైబర్ నేరాలకు 1930 నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను పంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, భద్రత ఇంటా బయటా సమానంగా ఉండాలని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ, స్త్రీల సంరక్షణ దయాదాక్షిణ్యం కాదని, అది సమాజపు బాధ్యత అని తెలిపారు. మహిళలు ఎవరికీ అణిగి మణిగి ఉండాల్సిన అవసరం లేదని, చాకలి ఐలమ్మ వంటి ధైర్యవంతుల వారసులమని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. జిల్లాలో మహిళలకు సహాయం అందించేందుకు సఖి కేంద్రాలు సమర్థంగా పనిచేస్తున్నాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, కళాశాల స్థాపనకు 60 సంవత్సరాలు పూర్తైన వజ్రోత్సవ వేళ ఈ జాతీయ సదస్సును నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. మహిళల హక్కులు, స్వాభిమానాన్ని కాపాడటంపై ఈ సదస్సు విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పిస్తుందని అన్నారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం. ప్రశాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. పి. అరుణ సదస్సు ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. దేశవ్యాప్తంగా 62 పరిశోధనా పత్రాలు అందడం ఈ సదస్సు ప్రాముఖ్యతను సూచిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 62 పూర్తి స్థాయి పరిశోధనా పత్రాలతో కూడిన సావనీర్‌ను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. టెక్నికల్ సెషన్లలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణతో పాటు విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులపై కలెక్టర్ సమీక్ష - పురోగతిపై కఠిన సూచనలు



**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద చేపడుతున్న వివిధ పనుల పురోగతిపై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ), పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలసి నిర్వహించిన ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఉపాధి హామీ పనుల అమలు స్థితి, బిల్లుల చెల్లింపులు, పనుల నాణ్యత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. పనుల అమలులో ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా పనుల వ్యయం, పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, గ్రామీణ ప్రాంతాల్లో అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కూడా ఆయన దృష్టి ఆకర్షించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ సైదుల్ రెడ్డి, డీఈలు, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై విస్తృత అవగాహనతో నిర్మూలన సాధ్యం

**కలెక్టర్ డా. సత్య శారదా దేవి**




**మార్చి 24 జైభీమ్ ప్రతినిది: (వరంగల్)**

టి బి నిర్మూలనకు మేముంన్నాము అనే ఈ సంవత్సరపు థీమ్‌తో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయవ్యాధి నివారణకు అవగాహన, పరీక్షలు, చికిత్సలు విస్తృతంగా అందించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు ఆధ్వర్యంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట వరకు ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, క్షయవ్యాధి ఒక అంటువ్యాధి కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తి స్థాయిలో నయం చేయవచ్చని, వైద్యాధికారుల సూచనల మేరకు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ప్రతి గ్రామంలో అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. అలాగే బాధితులకు పోషణ అభియాన్ కింద అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని తప్పకుండా అందించాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో 1263 క్షయవ్యాధి కేసులు నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 298 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడంతో వ్యాధి తగ్గుముఖం పడుతోందని, ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే జిల్లాను క్షయవ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు సురేష్, జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డా. ఇక్బాల్ అహ్మద్, డా. అరుణ్ జోషి, డా. విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డా. భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞానప్రకాష్ స్వామిజీ పోరాటానికి పూర్తి మద్దతు: అదూరు దేవరాజ్



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రంలో అంతర్గత రిజర్వేషన్ల విషయంలో నాగమోహన్‌దాస్ కమిటీ చట్టవిరుద్ధమని ప్రజా విమోచన సమితి సాంఘిక న్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదూరు దేవరాజ్ కె. ప్రబుద్ధ అన్నారు. బెంగళూరు నగరంలోని మహాదేవపురం నియోజకవర్గం బిదరహళ్లిలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో విమోచన సమితి సాంఘిక న్యాయ సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంతర్గత రిజర్వేషన్ పై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా బుధవారం రోజు ఫ్రీడమ్ పార్క్ వద్ద భారీ నిరసన చేపట్టాలని జ్ఞానప్రకాష్ స్వామిజీ పిలుపునిచ్చిన నేపథ్యంలో, మనం వేల సంఖ్యలో పాల్గొని ఆ నిరసనను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో హెబ్బాల్ మునిరాజ్, హెచ్.పి. శామప్ప, హెచ్‌టి శామప్ప, మునిరాజ్, వెంకటేష్, దొడ్డబనహళ్లి మునిరాజ్, చంద్రప్ప, బాబు సాబు, హెచ్ ఆర్ రమేష్, మహిళా అధ్యక్షురాలు మమత జి., బేబిముజాషిమ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అభివృద్ధికి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలి

**ఏఐఎస్ఎఫ్ కేయూ కౌన్సిల్ డిమాండ్**

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, ఆందోళన తీవ్రతపై హెచ్చరిక**



**హన్మకొండ, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ వంటి ప్రాచీన ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్లక్ష్యంతో అభివృద్ధి లేక వెనుకబడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఫస్ట్ గేట్ వద్ద మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీపతి వినయ్, కేయూ కార్యదర్శి బొజ్జ జ్యోతి మాట్లాడుతూ, యూనివర్సిటీ అభివృద్ధికి కేవలం రూ. 40 కోట్ల నిధులు కేటాయించడం తగినది కాదని, కనీసం రూ. 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగం దేశ భవిష్యత్తును నిర్మించే కీలక విభాగమని, రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30 శాతం నిధులు విద్యకు కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యారంగానికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శిస్తూ, యూనివర్సిటీల్లో అనేక టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు విద్యార్థి సంఘాల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యలపై స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీల బలోపేతం ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయని తెలిపారు. వెంటనే ఉన్నత విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించి, స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జక్కుల భాను ప్రసాద్, కేయూ ప్రెసిడెంట్ కొమ్ము సాయి, వైస్ ప్రెసిడెంట్ బండి లావణ్య, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వంశీ కుమార్, నాయకులు శరత్, నవీన్, భరత్, సాయికృష్ణ, నాగరాజు, నీరజ, సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూసీపీఈ కేయూ వారాంత శిబిరం

**రెండో రోజు కార్యక్రమాలు నిర్వహణ**

**వరంగల్, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**




కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (యూసిపిఈ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ వారాంత శిబిరం రెండో రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అలాగే రహదారికి ఆనుకుని ఉన్న పాత్‌వేలకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ హాజరై వాలంటీర్ల సేవలను అభినందించారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కుమార్ తెలిపారు. అనంతరం విద్యార్థుల్లో మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై వివరించి, యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇక సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో నరేష్, సాయి, భార్గవి, రోజా, శ్రీరాములు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.




# ఇందిర మహిళా శక్తి పెట్రోల్ బంక్ కమిటీ సమావేశం

**మహిళల ఆర్థిక సాధికారతపై కలెక్టర్ దృష్టి**

**వరంగల్, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఇందిర మహిళా శక్తి పెట్రోల్ బంక్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక సాధికారతకు ఇందిర మహిళా శక్తి వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించిన కలెక్టర్, పెట్రోల్ బంక్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులకు సూచించారు. మహిళా సంఘాల బలోపేతం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా మరింత స్థిరత్వం లభిస్తుందని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలనలో మెప్మా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, మహిళల అభివృద్ధి కోసం ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ), పీడీ మెప్మా వై.వి. గణేష్, ఎల్డీఎం రాజు, డీఎంసీ మెప్మా రేణుక, పెట్రోల్ బంక్ రీజినల్ మేనేజర్, కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జై భీమ్ POWER OF PEOPLE

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు

### నిందితులు కస్టడీకి.. గ్యాంగ్‌స్టర్ కోణంలో సిట్ దర్యాప్తు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్, కాల్పుల కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ముగ్గురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నిందితుల్లో ఒకడైన నమిత్ శర్మకు గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలు ఉన్నాయనే కోణంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రోహిత్ రెడ్డి, రితీశ్ రెడ్డి, నమిత్ శర్మలను మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ సోమవారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు నేతృత్వంలోని సిట్, పక్కా ప్రశ్నావళితో విచారణకు సిద్ధమైంది. అవసరమైతే నిందితులను ముఖాముఖిగా విచారించి వాస్తవాలు రాబట్టాలని భావిస్తున్నారు. నేడు (మంగళవారం) నిందితులను ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉంది. ఈ కేసులో డ్రగ్స్ సరఫరాదారుడిగా ఉన్న అభిషేక్ సింగ్ ఇచ్చిన వాంగ్మూలం సంచలనం రేపుతోంది. గతంలో రోహిత్ రెడ్డి నిర్వహించిన 24 పార్టీలకు తానే డ్రగ్స్ సరఫరా చేసినట్లు అంగీకరించాడు. దీంతో ఆ పార్టీలకు ఎవరెవరు హాజరయ్యారనేది తేల్చేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ విచారణలో మరికొంతమంది ప్రముఖుల



పేర్లు బయటపడొచ్చని భావిస్తున్నారు. మరోవైపు, కాల్పులకు పాల్పడిన ఢిల్లీ వాసి నమిత్ శర్మ నేపథ్యంపై పోలీసులు దృష్టి సారించారు. పంజాబ్ పోలీసుల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న గ్యాంగ్‌స్టర్, నమిత్ శర్మ ఒక్కరేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతడికి దుబాయ్ మాఫియాతో ఉన్న సంబంధాలపై ఆరా తీసేందుకు ప్రత్యేక బృందాలు పంజాబ్, ఢిల్లీలకు వెళ్లాయి. అదే సమయంలో, పార్టీలో ఉన్న ఏపీకి చెందిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్, ప్రియాంకరెడ్డి అనే మహిళ పాత్రపైనా ఉత్కంఠ కొనసాగుతోంది. నిందితుల కస్టడీ విచారణలో వీరి ప్రమేయంపై స్పష్టత రానుంది. తాజాగా నిందితుల అంతర్జాతీయ కాల్ డేటాను (xూణ) కూడా పోలీసులు విశ్లేషిస్తున్నట్లు సమాచారం. దుబాయ్ నుంచి వచ్చిన కొన్ని ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది.

## లోక్ అదాలత్‌తో సామరస్య పరిష్కారం

### ప్రజలకు రామగుండం సీపీ పిలుపు

**రామగుండం, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**





వివాదాల పరిష్కారానికి శాంతియుతమైన రాజీ మార్గమే ఉత్తమమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక సమస్యలు, బ్యాంకు బకాయిల వసూళ్లు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను ఇరువర్గాల సమ్మతితో సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా కాకుండా త్వరితగతిన న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొన్న సీపీ, చిన్న చిన్న తగాదాలను పెద్ద సమస్యలుగా మారనివ్వకుండా ముందుగానే పరిష్కరించుకోవాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి సామరస్య పరిష్కారం సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోక్ అదాలత్‌లో జరిగే రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుందని, న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో ఈ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కోరుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలు, పోలీసులు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే చిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ లేబర్ అధికారి

### బెల్లంపల్లిలో ఏసీబీ దాడులు



**బెల్లంపల్లి, 24 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ముందస్తుగా ప్రణాళిక రూపొందించిన ఏసీబీ బృందం కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ సమయంలో సుకన్య ఒక వ్యక్తి నుంచి రూ.30,000 నగదు లంచంగా స్వీకరిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనతో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పై మరోసారి చర్చ మొదలైంది. ప్రజలు ఇలాంటి అవినీతి చర్యలను నిర్భయంగా తెలియజేయాలని అధికారులు సూచించారు.

## అంధకారంలో వర్ధన్నపేట పట్టణం వెలుగెప్పుడు?

### వీధి దీపాలు లేవు డ్రైనేజీ దుర్భర స్థితి

### తీవ్ర ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు, వాహనదారులు

**మార్చి 24 జైభీమ్ ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం అంధకారణ్యంలో మరుగుతున్నట్టుగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్న ఈ పట్టణం, ప్రారంభ దశలో అభివృద్ధి దిశగా పయనించినా, ప్రస్తుతం మౌలిక వసతుల లోపంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. జాతీయ రహదారి పరిధిలో ఉన్న ఈ పట్టణంలో గతంలో మున్సిపల్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సమస్యలు తలెత్తకుండా చూసేవారు. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారి, ప్రస్తుతం కనీస సౌకర్యాలు కూడా అందని దూరంలోకి వెళ్లిపోయాయి. పట్టణంలోని అనేక వీధుల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలువలు మురుగుతో నిండిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది.ప్రజలపై పన్నుల భారం పెరుగుతున్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకీ సమస్యలు పెరుగుతుండగా, అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని వర్ధన్నపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు: కేటీఆర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందన్న డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ విద్యార్థి నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని కేటీఆర్ అన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలోనైనా నిధులు విడుదల చేయాల్సిందిపోయి, ప్రశ్నించిన గొంతుకలపై ఉక్కుపాదం మోపడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని హితవు పలికారు. విద్యాశాఖ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో 127 మంది విద్యార్థులు మరణించినా ముఖ్యమంత్రిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను మూడేళ్లు కావస్తున్న నేపథ్యంలోనైనా నిలబెట్టుకోవాలని సూచించారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్వి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అసెంబ్లీలో మల్లారెడ్డి మార్క్ ప్రసంగం

### డంపింగ్ యార్డ్ వాసన భరించలేకపోతున్నానంటూ ఆవేదన!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. తన నియోజకవర్గ సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ... జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ దుస్థితిని వివరిస్తూ చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. నగరం నలుమూలల నుంచి వచ్చే చెత్త అంతా తన నియోజకవర్గంలోనే పడుతోందని, ఆ వాసన భరించలేక "నేను ఎందుకు మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్నానా?" అని బాధపడుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డును 'స్పెషల్ కేటగిరి' కింద అభివృద్ధి చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టల వల్ల స్థానిక ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మేడ్చల్‌ను ముక్కలు ముక్కలు చేశారని అన్నారు. 61 గ్రామాలు, మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలిపేసి కేవలం 16 వార్డులుగా మార్చడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, కనీసం డ్రైనేజీలు, రోడ్లు కూడా సరిగ్గా లేవని మండిపడ్డారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ... "శ్రీధరన్న.. జర నన్ను పగబట్టకే.. మా జిల్లా ఇంచార్జ్ మంత్రివి నువ్వే, మా మేడ్చల్ మీద కొంచెం కనికరం చూపించు" అంటూ తనదైన శైలిలో వేడుకున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి జీహెచ్ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## రాజమహేంద్రవరం-హైదరాబాద్ మధ్య మూడు కొత్త విమాన సర్వీసులు



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏపీలో విమానయాన సేవలు క్రమంగా విస్తరిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు నగరాల నుంచి డిమాండ్ ఉన్న రూట్లలో కొత్త సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. తాజాగా రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు మరో మూడు కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఫ్లై 91 ఎయిర్‌లైన్స్ ఈ సేవలను అందించేందుకు ముందుకొచ్చింది. ఈ నెల 29వ తేదీ నుంచి ఈ మూడు కొత్త సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రతీరోజూ ఉదయం 9:15 గంటలకు, మధ్యాహ్నం 1:05 గంటలకు, రాత్రి 9:05 గంటలకు ఈ విమానాలు రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతాయి. ఈ నిర్ణయంతో రాజమండ్రి-హైదరాబాద్ మధ్య ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు 5 సర్వీసులు.. చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, ముంబై నగరాలకు ఒక్కో సర్వీసు నడుస్తున్నాయి. తాజా నిర్ణయంతో హైదరాబాద్‌కు నడిచే విమానాల సంఖ్య పెరగనుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడ, కర్నూలు వంటి విమానాశ్రయాల నుంచి కూడా కనెక్టివిటీ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రయాణికులకు ఊరటనిస్తోంది.

## వికారాబాద్ జిల్లాలో సర్పంచ్ ఇంటికి నిప్పు

**వికారాబాద్, జై భీమ్ న్యూస్**

వికారాబాద్ జిల్లాలోని రూప్ సింగ్ తాండాలో ఈ తెల్లవారుజామున ఒక భయంకరమైన ఘటన చోటుచేసుకుంది. స్థానిక సర్పంచ్ రమణి బాయి, ఆమె కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అనార్ సింగ్ అనే వ్యక్తి అత్యంత పాశవికంగా దాడికి పాల్పడ్డాడు. నిద్రిస్తున్న సమయంలో ఇంటి పైకప్పు నుంచి పెట్రోల్ పోసి నిప్పంటించడంతో, ఆ కుటుంబం ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. తెల్లవారుజామున అందరూ గాఢనిద్రలో ఉన్న సమయంలో అనార్ సింగ్ ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ మంటల్లో సర్పంచ్ రమణి బాయితో పాటు ఆమె భర్త హన్మంత్ నాయక్, కుమారుడు వెంకటేశ్ తీవ్రంగా గాయపడ్డారు. మరో కుమారుడు శివకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం... ఆస్తి తగాదాల వల్లే అనార్ సింగ్ ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా వీరి మధ్య వివాదాలు నడుస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

